GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 321 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 30.05.2025 | పేజీలు : 3



## జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద..

-పది గేట్ల ఎత్తివేత

**టిమీడియా, మే 29, జోగులాంబ గద్వాల :** జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద వస్తున్నది. ఎగువ నుంచి 66వేల క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. దాంతో అధికారులు జూరాల డ్యామ్ పదిగేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేశారు. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా అలాగే, పరిసర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉప నదులకు వరద ఉధృతి పెరిగింది. ఫలితంగా వరద నీరంతా వచ్చి కృష్ణా నదిలో కలుస్తున్నది. ప్రస్తుతం 66వేల క్యూసెక్కుల వరద వస్తుండగా.. రేపటి వరకు వరద లక్ష క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు.



### బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం



# నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర

- బీఆర్ఎస్ , నాయకులపై కవిత సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాకు నాయకుడు
- అధినేత కేసీఆర్‌కు అంతర్గత ఫీడ్‌బ్యాక్ ఇచ్చాను
- నేను రాసిన లేఖను లీక్ చేసిందెవ్వరు?
- కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పని చేశా
- కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్టు ప్రచారం ఉత్తదే
- వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సీరియస్ కామెంట్స్

**గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రాటోకాల్, గౌరవం ఉంటుంది." - కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ**

**టిమీడియా, మే 29, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై కేసీఆర్ కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియా చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని విడదీసే కుట్ర జరుగుతోంది : తనను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపించారు. తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని ప్రశ్నించారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలన్నారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసుకదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు.

తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తే ఎలా? అన్న ఆమె, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.

### నా మీద పడి ఏడిస్తే ఎలా?

'నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయ్యింది? కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.' అని కవిత అన్నారు.ఆ భేటీ తర్వాతే గోదావరి - బనకచర్ల : తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించలేదని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని కవిత అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా గోదావరి-బనకచర్ల చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్డీఏలో ఉన్నందున కేంద్రం ఏమీ అనదని ముందుకెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డితో భేటీ తర్వాతే చంద్రబాబు గోదావరి-బనకచర్ల చేపట్టారని తెలిపారు. అందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌లో తనకు నీతులు చెబుతున్న నాయకులు, స్పందించాలని డిమాండ్ చేశారు. గోదావరి-బనకచర్ల అంశం వచ్చినప్పుడు పెద్దఎత్తున కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

### నాపై ప్రతాపం చూపితే ఎలా

లీకు వీరుడా, లీకు వీరులా తెలియాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్? చేశారు. వెన్నుపోటు పొడవడం తన లక్షణం కాదని, నేరుగానే పోరాడతానన్నారు. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. లేఖలో తాను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుగా ఉందా? అని ప్రశ్నించారు. కడుపులో విషం పెట్టుకొని బయటకు నవ్వుతూ ఉండనన్న ఆమె, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రికి వందల లేఖలు రాశాను తప్పేమిటన్న కవిత, దొంగలను పట్టమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని నిలదీశారు.

## రేషన్ కార్డుల పేరిట వసూళ్ల పర్వం

**అమాయకత్వమే ఆసరాగా దందాలు**

**టీ మీడియా, మే 29, మంచిర్యాల బ్యూరో :** ప్రభుత్వం అందించేటువంటి సంక్షేమ పథకాలు పొందాలన్నా, వాటికోసం దరఖాస్తు చేసుకోవాలన్నా రేషన్‌కార్డు తప్పనిసరి. కార్డు ఉన్న వారికి తెలంగాణ ప్రభుత్వం రెండు నెలల నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో రేషన్‌కార్డును పొందేందుకు అర్హులైన వారు

మిగతా 3లో..

## మోస్ట్ వాంటెడ్ హిడ్మా అరెస్ట్..

టీ మీడియా, మే 29,భువనేశ్వర్:మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఎన్కౌంటర్ ఘటన మరువక ముందే మరో కీలక నేతను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలోని జనగూడకు చెందిన కుంజాం హిడ్మాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశా పోలీసులు, డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ బృందాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో బోయిపరిగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని పెటగూడ గ్రామ సమీపంలోని అడవుల్లో హిడ్మాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని పక్కా సమాచారం అందడంతో పోలీసులు అక్కడ కూంబింగ్ నిర్వహించినట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.కూంబింగ్ నిర్వహిస్తుండగా పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. అయితే చాలా మంది మావోయిస్టులు అక్కడ్నుంచి పారిపోయారు. మావోయిస్టు కుంజాం హిడ్మా మాత్రం అక్కడున్న చెట్ల పొదల్లో తలదాచుకున్నాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతను హార్డ్కోర్ మావోయిస్టు హిడ్మా అని పోలీసుల విచారణలో తేలింది.





కుంజాం హిడ్మా ప్రస్తుతం ఏరియా కమిటీ మెంబర్ కొనసాగుతున్నారు. హిడ్మా నుంచి ఏకే 47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 27 ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్, 90 నాన్ ఎలక్ట్రిక్ డిటోనేటర్స్, 2 కేజీల గన్ పౌడర్, రెండు స్టీల్ కంటైనర్స్, రెండు రేడియోలు, ఒక ఇయర్ ఫోన్, వాకిటాకీ, బ్యాటరీ, రెండు కత్తులు, గొడ్డలి, నాలుగు టార్చ్ లైట్లు, ఒక పాలిథీన్ కవర్, మావోయిస్టు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు లభించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

### పోలీసులకు అతిపెద్ద విజయం..

కాగా హిడ్మా అరెస్టు భద్రతా బలగాలు సాధించిన మరో పెద్ద విజయంగా భావిస్తున్నారు. గతంలో ఇతడు హతమైనట్టు వార్తలు వచ్చినా ఆ తర్వాత అవి అవాస్తవమని తేలింది. చాలా కాలం పాటు కనీసం హిడ్మా ఫోటో కూడా లభించకుండా జాగ్రత్త పడ్డాడు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన కుంజం 2007 14 వయస్సులోనే మావోయిస్టు సంస్థలో చేరాడు. ఆయన అనేక మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొని, 2019లో ఏరియా కమిటీ మెంబర్ (ఏసీఎం)గా ఎదిగాడు. ఒడిశా, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అనేక మావోయిస్టు సంఘర్షణల్లో పాల్గొన్నట్లు సమాచారం. ఒడిశాలోని కొరాపుట్, మల్కాన్గిరి జిల్లాల్లో నమోదైన ఏడు ప్రధాన మావోయిస్టు కేసుల్లో అతడి పాత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## గద్దర్' అవార్డుల ప్రకటన..

-సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలుబీ చిరంజీవి

3లో..

### వీరతిలకం దిద్ది పంపితే

## యుద్ధం మధ్యలో ఆపేశారు



- సీఎం రేవంత్ రెడ్డి

**టిమీడియా, మే 29, హైదరాబాద్ బ్యూరో :** దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని కొనియాడారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లో నిర్వహించిన జైహింద్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారని, సైన్యానికి మద్దతుగా జైహింద్ ర్యాలీలు నిర్వహించాలని ఏఐసీసీ ఆదేశించిందని, ఖర్గే, రాహుల్ ఆదేశాలతో జైహింద్ ర్యాలీ నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇవాళ సీఎంగా మీముందు ఉన్నానంటే అది మల్కాజ్‌గిరి ప్రజల చలవేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు ఇచ్చామని, ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశామని తెలిపారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపామని, 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదని, యుద్ధం ఆపేశారని అన్నారు. ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. యుద్ధం ఆపే విషయంలో అఖిలపక్షంతో

మిగతా 3లో..



## నా కోసం కాదు నమ్మిన జనం కోసం

- సీఎం చంద్రబాబు
- విర్రవీగే వ్యక్తికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు

మిగతా 3లో..





## 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ సదస్సు

- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు
- -అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

**టిమీడియా, మే 29,ఖమ్మం :** ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.సమీక్ష లో లిడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల

మిగతా 3లో..

# 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ సదస్సు

పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు. సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో





వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమీక్ష లో లివ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు. సమీక్ష లో లిరెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు.

దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్ధిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు. సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు. నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న

అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. మిగిలిన 1433 పైగా దరఖాస్తులో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు. రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వీరతిలకం దిద్ది పంపితే

## యుద్ధం మధ్యలో ఆపేశారు

ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడని, గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారని అన్నారు. గాల్వాన్‌లో మన కర్నల్ సంతోష్‌ను చైనా పొట్టనపెట్టుకుంటే ఏమీ చేయలేకపోయామని, 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చిందని, అమెరికా అధ్యక్షుడు యుద్ధం ఆపాలని ఇందిరను బెదిరించారని, ఆ బెదిరింపులకు లొంగలేదని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ పాక్‌ను ఓడించి ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారని అన్నారు. యుద్ధంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసిందని సీఎం ప్రశ్నించారు. ట్రంప్ బెదిరిస్తే మోదీ యుద్ధం ఆపేశారని ఆరోపించారు. మేము మోదీకి వీరతిలకం దిద్ది పంపితే ఆయన యుద్ధం మధ్యలో ఆపేశారని, ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని, పీవోకేని లాక్కోమన్నామని, బలూచిస్థాన్‌ను విడగొట్టమన్నామని అన్నారు. పాక్ నుంచి బలూచిస్థాన్‌ను విడగొట్టే ధైర్యం లేదని, యుద్ధంలో పాకిస్థాన్ ఎన్ని రఫేల్ విమానాలను కూల్చిందో లెక్క చెప్పాలని ప్రశ్నించారు. వేల కోట్ల కాంట్రాక్టులు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని అన్నారు. రఫేల్ యుద్ధ విమానాలు ఎందుకు నేలకూలాయో చెప్పాలని అన్నారు. సైనికుల ఆత్మస్థైర్యాన్ని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని తెలిపారు. సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ చేశామని అన్నారు. సొంత ఇళ్లు లేని నాయకుడు రాహుల్‌గాంధీ అని, మోదీ కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమని, రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారని అన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పీవోకేను లాక్కొనేవారని, మనమందరం కలిసి రాహుల్‌గాంధీనిప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ యుద్ధంలో దేశాన్ని గెలిపించరని, రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని అన్నారు.



## ముఖానికి మాస్క్, భుజంపై టవల్‌తో

### -మారు వేషంలో ప్రభుత్వఆసుపత్రిలో కలెక్టర్

**టీ మీడియా, మే 29,అనంతపురం :** కలెక్టర్ అంటే ఏసీ గదుల్లో కూర్చొని జిల్లాలో ఏం జరుగుతుందో అధికారుల ద్వారా తెలుసుకుంటుంటారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంటారు. ఏ రాష్ట్రంలోనైనా, జిల్లాలోనైనా ఇలాగే జరుగుతూ ఉంటుంది. కానీ కొంతమంది మాత్రమే ప్రజలు సమస్యలు ఏంటో ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాంటి కోవకు చెందినవారే అనంతపురం జిల్లా కలెక్టర్? వినోద్?కుమార్?.అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖానికి మాస్క్? ధరించి భుజంపై టవల్ వేసుకుని సాధారణ వ్యక్తిలా కలెక్టర్ ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం ఆసుపత్రి అంబులెన్స్ సిబ్బంది వద్దకు వెళ్లి అనంతపురం వెళ్లడానికి ఎంత తీసుకుంటారు? అని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి వైద్య సేవలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గుంతకల్ పట్టణంలోని సమీప బంధువుల వివాహానికి హాజరై తర్వాత గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# రేషన్ కార్డుల పేరిట వసూళ్ల పర్వం

అనేకపాట్లు పడుతున్నారు. కొత్తగా రేషన్‌కార్డు పొందడం, ఉన్నకార్డులో నుంచి పేర్ల తొలగింపు, పిల్లల పేర్లను నమోదు(రేషన్? కార్డులో చేర్పించడం) చేయించడంపై కొందరు గ్రామీణులకు అవగాహన లేకపోవడమనేది దళారులకు వరంగా మారింది. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని రేషన్‌కార్డుల పేరిట వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు.

**కార్డు కోసం రూ.3వేలు వసూలు**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పురపాలికకు చెందిన ఓ వ్యక్తి తమ కుటుంబం నుంచి వేరుపడి సొంతంగా రేషన్‌కార్డు కోసం ప్రజాపాలన గ్రామసభలో అప్లై చేసుకున్నారు. మంజూరు జాబితాలో అతడి పేరు వచ్చినప్పటికీ రేషన్‌కార్డు రాలేదు. గతంలో ఉన్న కార్డులో నీ పేరు, మీ భార్య పేరు తొలగిస్తేనే రేషన్?




కార్డు వస్తుందని ఒకరు సలహా ఇవ్వగా అలాగే చేశారు. అయినప్పటికీ కార్డు రాలేదు. చివరకు మీసేవ సెంటర్?కు వెళ్లి కొత్త రేషన్‌కార్డు కోసం పిల్లల పేర్లతో సహా దరఖాస్తు చేశారు. ఇదంతా మరొకరి సాయంతో చేయగా అతడు కొంత డబ్బులను తీసుకున్నాడు. చెన్నూరు మండలంలోని రచ్చపల్లి గ్రామంలో రేషన్ కార్డులు మంజూరు చేయిస్తామని పలువురి నుంచి రూ.2, వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేశారు. ఈ వ్యవహారమంతా కార్యాలయంతో సంబంధం ఉన్న వ్యక్తులే సాగించినట్లుగా ప్రచారం జరుగుతుంది.

**అన్నీ తామే చూసుకుంటామని**

రేషన్‌కార్డు కోసం మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసినటువంటి పత్రాలను తహసీల్దారు ఆఫీసులో సమర్పిస్తే అర్హులను గుర్తించి తహసీల్దారు (ఎంఆర్వోవో) సిఫారసు మేరకు ఉన్నతాధికారులు రేషన్‌కార్డులను మంజూరు చేస్తారు. దీనిపై దరఖాస్తుదారులకు అంతగా అవగాహన లేకపోవడం ఒకరిద్దరు వీఆర్ఏలకు కలిసి వచ్చినట్లుగా సమాచారం. చెన్నూరు మండలంలోని రచ్చపల్లి, సుద్దాల, బీరెల్లి, తదితర గ్రామాల ప్రజల నుంచి అక్రమంగా వసూళ్ల పర్వానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఒక్కొక్కరి నుంచి రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. భూభారతి చట్టం అమల్లో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా చెన్నూరు తహసీల్దారుకు వారం రోజులపాటు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ సమయంలో వారు వసూళ్ల దందాకు పాల్పడినట్లుగా తెలిసింది. ఈ వ్యవహారం తహసీల్దారు దృష్టికి వెళ్లడంతో పలువురిపై తీవ్రస్థాయిలో సీరియస్? అయినట్లుగా సమాచారం.

**-మల్లికార్జున్, తహసీల్దారు, చెన్నూరు**

అర్హులైన ప్రతీ ఒక్కరికి సర్కారు రేషన్‌కార్డులను మంజూరు చేస్తుంది. ఇందుకోసం ప్రజలు ఎవరూ దళారులను ఆశ్రయించొద్దు. రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే మాకు ఫిర్యాదు చేయాలి. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం"

# నా కోసం కాదు నమ్మిన జనం కోసం

- సీఎం చంద్రబాబు
- విర్రవీగే వ్యక్తికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు

**టిమీడియా, మే 29, కడపబ్యూరో** : ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే తెలుగుదేశం పార్టీ పుట్టిందని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు తెలిపారు. రాయలసీమ గర్జన రాష్ట్రమంతా మార్మోగాలని కడప మహానాడు బహిరంగ సభలో సీఎం స్పష్టం చేశారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, రాష్ట్రంలో అన్ని దారులూ కడప వైపే దారి తీయటంతో నగరం దిగ్బంధమైందని చెప్పారు. దేవుని గడపలో జరిగిన తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెలిపారు. మంచి చేస్తే శాశ్వతంగా అండగా ఉంటామని కడప ప్రజలు చాటారన్నారు. ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాల్లో 7 గెలిచి సత్తా చాటిన మనం 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

**వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతే**


పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ అని సీఎం చంద్రబాబు అన్నారు. వైనాట్?లు, గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేయటమే మన విధానమన్నారు. క్లైమోర్?మైన్స్?కే భయపడని నేను, సమస్యలకు భయపడతానా అని తెలిపారు. నా కష్టం నా కోసం కాదని, నన్ను నమ్ముకున్న జనం కోసమని చంద్రబాబు స్పష్టం చేశారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మార్చేందుకు ఇటుక ఇటుక పేర్చుతూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కలిసి కట్టుగా ఉంటే వైఎస్సార్సీపీకి ఇక అడ్రెస్? ఉండదని వ్యాఖ్యానించారు. పేదల కొట్టేవాడు అవసరమా?: వచ్చే మహానాడు నాటికి ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సోషల్? రీ ఇంజినీరింగ్ చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేసిన జగన్ మానవత్వం ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పేదల పొట్టకొట్టేవాడు రాష్ట్రానికి అవసరమా అని గుర్తించాలని సూచించారు. అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని తెలిపారు. తెలుగుదేశం బీసీల పార్టీ, పార్టీకి వెన్నెముక వారే అని వెల్లడించారు. సంపద సృష్టించటం తెలిసిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు.

సూర్యఘర్ రాయితీని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్?తో ప్రజల భూములన్నీ కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఎన్ ప్రజలందరి ధైర్యం ఇకపై రెట్టించిన ఉత్సాహం: రాష్ట్రాన్ని వైకుంఠ పాళీ చేయొద్దని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. వైకుంఠ పాళీ ఆటలా రాష్ట్రం కాకూడదంటే కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలన్నారు. కడప జనంతో నిండడంతో ధైర్యం వచ్చిందని, ఇక నుంచి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. శభాష్ కడప, శభాష్ దేవుని గడప అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా ప్రపంచ రికార్డ్ సృష్టించనున్నట్లు తెలిపారు. దాదాపు 2 కోట్ల మంది ఆ రోజు రాష్ట్రంలో యోగా చేయనున్నారన్నారు. జూన్? 12లోగా కడప స్టీల్?ప్లాంట్? పనులు: రాయలసీమను రాష్ట్రానికే మణిహారంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ ప్రకటించారు. 6 నెలల్లో హజ్ హౌస్ పూర్తి చేస్తామని అలానే అన్నమయ్య డ్యాం మళ్లీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 12లోగా కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చేస్తామని పేర్కొన్నారు. పోలవరం - బనకచర్ల అనుసంధానంతో రాయలసీమకు మేలు చేస్తామని ఇంక హార్టీకల్చర్ హబ్?గా రాయలసీమను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గండికోటలో 100 అడుగుల కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యా నించారు. అన్ని ప్రముఖ ఆలయాలను అనుసంధానం చేసి టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. రాజకీయం కోసం రాయల సీమను గత పాలకులు పట్టించుకోలేదని, అభివృద్ధితో తాము సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.

**ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతాం**

దేశానికి టెర్రరిస్టులు వల్ల ఎంత ప్రమాదమో, రాష్ట్రానికి ఆర్థిక ఉగ్రవాదుల వల్ల అంతే ప్రమాదమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్?తో ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో నిద్రపోతానని హెచ్చరించారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతామని స్పష్టం చేశారు. తాను పడుతున్న కష్టం తనను నమ్మిన ప్రజల కోసమే అని వెల్లడించారు. దిల్లీలో మన పరపతి పెరిగిందన్న సీఎం, కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. యువతే తన బలం, యువత మీదే తన ఆశలు అని తెలిపారు. గత పరిపాలనా భూతానికి పారిశ్రామికవేత్తలు వేనకడుగు వేశారన్నారు. విధ్వంస భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామన్న హామీతో పరిశ్రమలు మళ్లీ రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్?గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరు డ్రగ్స్, గంజాయి అమ్మినా, ఆడబిడ్డల్ని వేధించినా అదే వారికి చివరి రోజని హెచ్చరించారు.

**చంద్రబాబు అభినందనలు**



మహానాడు వేదికపై ఎన్టీరామారావు విగ్రహానికి అధినేత చంద్రబాబు, పార్టీ నేతలు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. అలానే వారిని చంద్రబాబు అభినందించారు. సీఎం అభినందనతో ఆర్ శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న శ్రీనివాస్ రెడ్డిని చంద్రబాబు ఓదార్చారు.


**పేరుపేరునా అభినందనలు**

కడపలో పసుపు పండుగ మహానాడును విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన మహానాడు కమిటీల సభ్యులు, పార్టీనాయకులు, కార్యకర్తలందరికీ మంత్రి లోకేశ్? పేరుపేరునా అభినందనలు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వెల్లువలా తరలివచ్చిన పసుపు సైన్యానికి ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చిన కడప ప్రజానీకానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు చెప్పారు. రాబోయే 40 ఏళ్లపాటు పార్టీని ముందుకు నడిపించే 6 శాసనాల ఆవిష్కరణకు రాజకీయ చైతన్యానికి మారుపేరైన కడప గడప వేదిక కావడం శుభశూచకంగా భావిస్తున్నా అన్నారు. కడప మహానాడు ఇచ్చిన స్ఫూర్తితో తెలుగుజాతిని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తానని లోకేశ్ వెల్లడించారు.

# కిడ్నీ అమ్ముకున్నాడు

- లాభాలు చూసి 'ఆపరేషన్' స్టార్ట్ చేశాడు
- సరూర్‌నగర్ రాకెట్ కేసులో విస్తుపోయే విషయాలు

**టిమీడియా, మే 29, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ సరూర్‌నగర్‌లో సంచలనం రేపిన అక్రమ కిడ్నీ మార్పిడీ దందాలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కిడ్నీ రాకెట్ సూత్రధారి పవన్ అలియాస్ లియోన్ శ్రీలంక నుంచే దందాను ఆపరేట్ చేసినట్లు తాజాగా దర్యాప్తులో వెల్లడైంది. శ్రీలంకలో ఓవైపు కేసినో నిర్వహిస్తూనే, మరోవైపు భారత్‌లో కిడ్నీ దందాను సాగించినట్లు తేలింది. తొలుత సరూర్?నగర్ పోలీసులు నమోదు చేసిన ఈ కేసును, ఇటీవలే సీఐడీకి బదిలీ చేసిన నేపథ్యంలో దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో ఏపీలోని విశాఖకు చెందిన పవన్ గురించి ఆరా తీస్తోంది.పవన్ తొలుత ఇలాంటి మరో కిడ్నీ రాకెట్ ముఠా వలకు చిక్కి, తానే స్వయంగా కిడ్నీ అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ఆదే సమయంలో దందా గురించి తెలుసుకుని కిడ్నీ దాతల కంటే దళారులకే ఎక్కువ లాభం వస్తున్నట్లు గుర్తించాడు. తమిళనాడులో కొందరు ఏజెంట్లను నియమించుకుని, ఆర్థిక




ఇబ్బందులున్న వారిని గుర్తించే పనిని అప్పగించాడు. మరికొందరు ఏజెంట్ల ద్వారా కిడ్నీ అవసరమయ్యే వారి సమాచారాన్ని సేకరించాడు. మరోవైపు చిన్న చిన్న ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న యాజమాన్యాలను గుర్తించి మచ్చిక చేసుకునే వాడు. కమీషన్ ఆశ చూపి శస్త్రచికిత్సలు చేయించేవాడు. ఇలా ప్రత్యేక నెట్?వర్క్?ను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.

**లాభాలు చూసి దందాలోకి**

ఒక్కో కిడ్నీ మార్పిడికి గ్రహీతల నుంచి రూ.50-60 లక్షలు వసూలు చేసి, దాతలకు రూ.5 లక్షలు, శస్త్రచికిత్స చేసిన వైద్యులకు రూ.10 లక్షలు, ఆసుపత్రి యాజమాన్యానికి రూ.2.5 లక్షలు, సిబ్బందికి రూ.1.5 లక్షల వరకు ఇచ్చేవాడు. అంతాపోనూ రూ.30 లక్షలకు పైగా మిగులుతుండటంతో దందాను విస్తరించాడు. ఒకచోట వ్యవహారం బయటకు పొక్కితే, దందాను మరోచోటుకు మార్చేవాడు. ఇలా ఇంతవరకు శ్రీలంక, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరుల్లో దందా నడిపాడు. ఒకచోట కేసులు నమోదైతే మరో చోటుకు మకాం మార్చాడు. ఇలా 4 ప్రాంతాల్లో కేసులు నమోదు కావడంతోనే హైదరాబాద్‌కు మకాం మార్చినట్లు దర్యాప్తులో తేలింది. అయితే పవన్ ముఠాలో పని చేసిన వైద్యులు ఇద్దరి పేర్లూ ఒకటేనని వెల్లడైంది. తొలుత శస్త్రచికిత్సలు చేసిన డా.రాజశేఖర్ వయోభారంతో తప్పుకోగా, అనంతరం నెల్లూరుకు చెందిన డా.పెరుమాళ్ రాజశేఖర్ ఈ దందాలో చేరినట్లు గుర్తించారు.

**అతడు చిక్కితేనే**

సరూర్‌నగర్‌లో గత జనవరిలో పోలీసులు కేసు నమోదు చేసిన అనంతరం పవన్ శ్రీలంక నుంచి హైదరాబాద్ వచ్చి వెళ్లినట్లు సమాచారం. అప్పటికి లుక్ అవుట్ నోటీస్ జారీ కాకపోవడంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నట్లు తెలుస్తోంది. అతను చిక్కితే ఈ ముఠాకు సంబంధించిన కీలక సమాచారం వెల్లడవుతుందని భావిస్తున్న సీఐడీ, పవన్‌ను పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరోవైపు దర్యాప్తును ప్రారంభించిన సీఐడీ కొద్దిరోజుల్లోనే కిడ్నీ దాతలను గుర్తించడంలో కీలకంగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన ఇద్దరు ఏజెంట్లను అరెస్ట్ చేసినట్లు సమాచారం. వీరిలో ఒక మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సీఐడీ ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు.